క్లుప్తంగా

వృద్ధురాలికి ఆర్థిక సాయం

ఖమ్మంమయూరిసెంటర్:నగరంలోని 58వ డివిజన్‌కు చెందిన వృద్ధురాలు బాయమ్మకు శుక్రవారం ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత ఆర్థికసాయం అందజేశారు. గతంలో ఆమెకు ఇచ్చిన మాట ప్రకారం మహిళా దినోత్సవం సందర్భంగా ఇల్లు కట్టుకోవడానికి రూ.40 వేల సాయం అందించారు.

ఆగిన బదిలీ

ఖమ్మం సహకారనగర్: టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్.అఫ్జల్‌హసన్‌ను ఇటీవల ములుగు జిల్లాకు బదిలీ చేశారు. దీంతో తాను హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యాన బదిలీని నిలుపుదల చేసినట్లు అఫ్జల్‌హసన్ తెలిపారు.

పాలాభిషేకం..

నేలకొండపల్లి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ బండపై రూ.100 తగ్గించినందుకు గాను మండలంలోని కొత్తకొత్తూరు గ్రామంలో శుక్రవారం మహిళా మోర్చా విభాగం ఆధ్వర్యాన మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మహిళ మండలాధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న మోదీ ప్రభుత్వం మరలా రావాలంటే లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ గెలుపునకు ప్రతీ మహిళ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వంతోనే దేశం అభివృద్ధి పురోగతి సాధిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో దుర్గావల్లి, భూలక్ష్మి, పల్లపు ఉమా, కందరబోయిన రమాదేవి, బోడ సుజాత, శైలజ, ఉమా, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

కామేపల్లి: గ్రామీణ ప్రాంతాల్లోని నేటి యువత విద్యార్థి దశ నుంచే క్రీడలపై మక్కువ చూపి క్రీడల్లో రాణించాలని యువజన కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు దేవండ్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం కెప్టెన్‌బంజర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యాన కామేపల్లి, కారేపల్లి, ఏన్కూర్, ఇల్లెందు, రఘునాథపాలెం మండలాల క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించి సహాయ, సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంపెనపల్లి అనంతరాములు, కుర్సం సత్యనారాయణ, టోర్నమెంట్ నిర్వాహకులు వెంకట్, రాంబాబు, ఫణికుమార్, లక్ష్మణ్, వెంకీ, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'గ్లోబల్ రెయిన్‌బో' ఫేర్‌వెల్ డే

కూసుమంచి: కూసుమంచిలోని గ్లోబల్–రెయిన్‌బో పాఠశాలలో గురువారం రాత్రి పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ఎంఈఓ బీవీ రామాచారి, పిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు కష్టపడి చదవాలని, పదిలోనే తమ లక్ష్యాలను ఎంచుకొని భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని వారు సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఇర్షాద్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజుకు ఐజేయూ అభినందనలు


రవిచంద్రను అభినందిస్తున్న ఐజేయూ నాయకులు

ఖమ్మంసహకారనగర్: రాజ్యసభ సభ్యుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను శుక్రవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యాన ఆయన నివాసంలో కలిసి అభినందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాంనారాయణ, జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, కోశాధికారి జనతా శివ, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, ప్రెస్‌క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, జిల్లా నాయకులు వై.మాధవరావు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

తరలివచ్చి.. తరించి!

అంగరంగ వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం శివాలయాలకు భక్తులు పోటెత్తారు. రుద్రాభిషేకంతో పూజలు ప్రారంభం కాగా తెల్ల వారుజాము నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి శివుని దర్శించుకుని.. శివపార్వతుల కల్యాణాన్ని వీక్షించి.. తరించారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పూజల్లో పాల్గొన్నారు. భక్తుల శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. కాగా, జాతరలకు తరలివచ్చిన భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ప్రతినిధులు పులిహోర, మజ్జిగ, తాగునీరు వంటివి పంపిణీ చేయగా.. పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


కామేపల్లి: శివాలయంలో పూజలు చేస్తున్న అర్చకులు, భక్తులు


ఖమ్మంగాంధీచౌక్: ట్రంకురోడ్‌లో శ్రీ గుంటుమల్లేశ్వరస్వామి ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు


కూసుమంచి: గణపేశ్వరాలయంలో స్వామివారికి పాలాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు


ఖమ్మంఅర్బన్: నృత్యం చేస్తున్న కళాకారులు


ఖమ్మంరూరల్: తీర్థాలలో స్వామి దర్శనానికి క్యూలో వస్తున్న భక్తులు


తీర్థాల జాతరకు ట్రాక్టర్‌లో వెళ్తున్న భక్తులు


ఖమ్మంరూరల్: తీర్థాలలో పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు


కూసుమంచి: గణపేశ్వరాలయంలో పూజలు చేస్తున్న దయాకర్‌రెడ్డి దంపతులు


ఖమ్మం మామిళ్లగూడెం: గుంటు మల్లేశ్వరస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకుడు తాండ్ర వినోదరావు


కూసుమంచి: గణపేశ్వరాలయంలో పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు రాయల నాగేశ్వరరావు


చెక్‌డ్యాం నుంచి నీరు దిగువకు వదులుతున్న దృశ్యం


మున్నేరులో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు


నేలకొండపల్లి: పులిహోర పంపిణీ చేస్తున్న యూత్ సభ్యులు


ఖమ్మం మామిళ్లగూడెం: ఆర్టీసీ సిబ్బందికి పులిహోర పంపిణీ చేస్తున్న ఖమ్మం డీఎం శ్రీనివాస్


కూసుమంచి: పులిహోర ప్రసాద పంపిణీని ప్రారంభిస్తున్న బీజేపీ నాయకుడు వినోద్‌రావు


నంది నుంచి స్వామిని దర్శించుకుంటున్న మహిళ


గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు


గుంటు మల్లేశ్వరస్వామికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం


ఖమ్మంఅర్బన్: చింతగుర్తి నుంచి పట్టువస్త్రాలను తీసుకొస్తున్న భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు


ఖమ్మంగాంధీచౌక్: సుగ్గలవారితోట శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు


తిరుమలాయపాలెం: సుబ్లేడు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల పూజలు


తీర్థాల జాతరకు వస్తున్న భక్తులు

మాజీ మంత్రి వైఖరిపై నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న పీఆర్‌టీయూ తెలంగాణ నాయకులు

ఖమ్మం సహకారనగర్: ఉద్యోగులపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మినేని అనిల్‌కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొళ్ల సుధాకర్‌రెడ్డి, ఎండీ జావీద్‌మియాలు తెలిపారు. శుక్రవారం నగరంలోని బైపాస్‌రోడ్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాన్ని నిర్వహించగా.. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులపై మంత్రి వ్యాఖ్యలు సరికావని ధ్వజమెత్తారు. తక్షణమే చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ మనుగడ కోసం విమర్శలు..

ఉద్యోగుల జీతభత్యాలపై రాష్ట్ర మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ మనుగడ కోసమేనని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్ సీపీఎస్ ఈయూ) జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ ఆరోపించారు. శుక్రవారం నగరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వకుండా ప్రస్తుతం వేతనాలు ఇస్తున్న ప్రభుత్వంపై విమర్శలు సరికావన్నారు. రాష్ట్ర ఏర్పాటు సమయాన ఉద్యోగులు ఉద్యమాలు చేసిన విషయాన్ని గుర్తించాలని పేర్కొంటూ దిష్టిబొమ్మను దహనం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు నర్సింహారావు, చర్ల శ్రీనివాసరావు, ముక్తవరం శ్వేత, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ పుణ్యకార్యం

ఖమ్మం మామిళ్లగూడెం/ఖమ్మంవైద్యవిభాగం: పవిత్ర రంజాన్ పర్వదినానికి పేదలకు రంజాన్ కిట్లను పంపిణీ చేయడం పుణ్యకార్యమని డాక్టర్ రాజశేఖర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్నెస్పీ కాలనీలో గల మక్కా మసీద్‌లో మర్కజుల్ దావత్ ఇర్షాద్ ప్లేక్ గ్రోవ్ డాట్ లండన్, అవామె వెల్ఫేర్ అండ్ ఛారిటబుల్ ఫౌండేషన్ సౌజన్యంతో సుమారు రూ.4వేల విలువైన రంజాన్ కిట్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫౌండేషన్ బాధ్యుడు హఫీజ్ జవ్వాద్ అహ్మద్ మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం ఇదే విధంగా పేదలకు రంజాన్ కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు అలీఖాన్, మక్కా మజ్జిద్ ఇమామే ఖతిబ్ హాఫిజ్ సలీం, డాక్టర్ వంశీ, టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ జానీపాషా, కృష్ణదాసు, పి.నరసింహారావు, ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోత

ఖమ్మంవ్యవసాయం/నేలకొండపల్లి/కామేపల్లి: విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు, స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు(శనివారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖాధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలోని టౌన్–1 గాంధీచౌక్ 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో శనివారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ఎమ్మార్వో ఆఫీస్ రోడ్, సాయిరాం థియేటర్ రోడ్, మోతీనగర్, బొక్కలగడ్డ, పంపింగ్‌వెల్ రోడ్, ఫిల్టర్ బెడ్, పంపింగ్ వెల్ రోడ్ ఆటోస్టాండ్, పెద్దమ్మ తల్లి గుడి, గాంధీచౌక్, పీఎస్ఆర్ రోడ్, సందర్ మ్యాక్స్ థియేటర్ రోడ్, కన్యకా పరమేశ్వరీ గుడి లైన్, జహీర్‌పుర తండా, వెంకటలక్ష్మి టాకీస్ రోడ్, గాంధీనగర్, సుందరయ్యనగర్, పత్తి మార్కెట్ యార్డు ప్రాంతం, బోసుబొమ్మ సెంటర్, మంచికంటి నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఏఈ ఆపరేషన్స్ మాళ్విక తెలిపారు. అలాగే ఖమ్మం నగరంలోని టౌన్–5 రామాలయం 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని కమాన్‌బజార్, కస్బాబజార్, వల్లాల వారి వీధి, షాదీఖానా ఏరియా, స్టేషన్ రోడ్, బొమ్మన సెంటర్, శాంతిలాడ్జ్, వినోద థియేటర్ ఏరియా, పాత మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంతం, ఖిల్లా, శుక్రవారపు పేట, బ్రాహ్మణ బజార్, రిక్కా బజార్, చర్చి కాంపౌండ్ ఏరియా, రామకృష్ణానగర్, సుగ్గలవారి తోట, మేదర బజార్, అమ్మ భవాని టెంపుల్ ఏరియా ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ ఏఈ జే ప్రభాకర్ తెలిపారు. అలాగే నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, పాత కొత్తూరు, తిరుమలాపురం, బోదులబండ, అనంతనగర్, కోరట్లగూడెం గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ ఉండదని ఏఈ కె.రామారావు తెలిపారు. అదేవిధంగా కామేపల్లి మండలం ముచ్చర్ల సబ్‌స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల, సాతానిగూడెం, మద్దులపల్లి, బాసిత్‌నగర్ ఫీడర్లకు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీనివాసులు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఏఈలు కోరారు.

ప్రభుత్వ హామీలు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

ఖమ్మం మామిళ్లగూడెం: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. మాదిగ దామాషా ప్రకారం.. మాదిగలకు నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి టీఎన్ సదాలక్ష్మి విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసి జయంతి ఉత్సవాలు ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. అనంతరం కొరిపల్లిని సంఘ నేతలు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మహిళా రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ శ్యామల మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకన్న, జిల్లాధికార ప్రతినిధి కోటేశ్వరావు, ప్రచార కార్యదర్శి వీరస్వామి, మధు, వెంకటనారాయణ, వెంకయ్య బాబు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

అతివలు అన్నింటా..

సమాజంలో మహిళల పాత్ర చాలా కీలకమని, అన్ని రంగాల్లోనూ వారు తమకు తాము నిరూపించుకుంటున్నారని పులువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలువురు మహిళలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఆయా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ.. మహిళలకు ఎక్కడ గౌరవం దొరుకుతుందో అక్కడే బంధాలు, అనుబంధాలకు విలువ ఉంటుందన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


ఖమ్మం మామిళ్లగూడెం: మహిళా ఉద్యోగినిని సన్మానిస్తున్న మాలమహానాడు బాధ్యులు


ఖమ్మంసహకారనగర్: త్రివేణి పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న ట్రెయినీ ఐపీఎస్ మౌనిక


కామేపల్లి: మహిళలను సన్మానించిన శ్రీఅవధూతేంద్ర భక్త మండలి బాధ్యులు


తిరుమలాయపాలెం: తహసీల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న అధికారులు

హాస్టల్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ


పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న కుటుంబసభ్యులు

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం, దివంగత రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి రామారావు నాలుగో వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు నగరంలోని ఎస్సీ వసతి గృహ హాస్టల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. టీఎన్జీవోస్, హెచ్‌డబ్ల్యూఓ యూనియన్లకు తుమ్మలపల్లి 25 ఏళ్లపాటు ఎంతో కృషి చేశారని ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామారావు కుటుంబసభ్యులు విజయలక్ష్మి, భవ్య, కస్తాల రఘు, చరిత, కస్తాల వసంత, శైలజ, జగదాంబ, అలేఖ్య, కార్తీక్, అఖిల్, ఆకాశ్, బంధుమిత్రులు పాల్గొన్నారు.